క్లుప్తంగా

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా అనిల్ కుమార్



ఆత్మకూర్(ఎస్) : యువజన కాంగ్రెస్ ఆత్మకూరు మండల అధ్యక్షుడిగా మల్లెపాక అనిల్ కుమార్ ఎన్నికయ్యారు. మండల పరిధిలోని ఇస్తాలపురం గ్రామానికి చెందిన అనిల్ కుమార్ ఇటీవల కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ప్రజా సంఘాల ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడారు. తన ఎన్నికకు సహకరించిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి, వేణారెడ్డి, చెవిటి వెంకన్న, పార్టీ మండల అధ్యక్షుడు కందాల వెంకటరెడ్డి, శిగ శ్రీనుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆత్మకూరు మండల వైద్యాధికారిగా రమ్య



బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ రమ్య

ఆత్మకూర్(ఎస్) : ఆత్మకూరు మండల వైద్యాధికారిగా జమ్మల రమ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కొంతకాలంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పోస్ట్ ఖాళీగా ఉండటంతో ఇన్‌చార్జ్ డాక్టర్లు బాధ్యతలు నిర్వహించారు. కాగా ఇటీవల భర్తీ చేసిన పోస్టుల్లో ప్రభుత్వ డాక్టర్‌గా ఉద్యోగం సాధించిన రమ్య స్థానిక పీహెచ్‌సీలో అసిస్టెంట్ సివిల్ సర్జన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మొదటి పోస్టింగ్ ఆత్మకూరు మండలంలో లభించడం సంతోషంగా ఉన్నదని, ఆస్పత్రికి వచ్చే రోగులకు మంచి వైద్యం అందించడమే తన లక్ష్యమని అన్నారు. ఈ సందర్భంగా మండల ప్రాథమిక కేంద్ర సిబ్బంది స్వాగతం పలికారు.

మండల వైద్యాధికారి నగేష్‌కు సన్మానం



డాక్టర్ నగేష్‌ను సన్మానిస్తున్న వైద్యసిబ్బంది

అర్వపల్లి : అర్వపల్లి పీహెచ్‌సీ రెగ్యులర్ వైద్యాధికారిగా డాక్టర్ భూక్యా నగేష్‌నాయక్ బాధ్యతలు స్వీకరించడంతో ఆయనను వైద్య సిబ్బంది శుక్రవారం ఆస్పత్రిలో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో సూపర్‌వైజర్ వి.లలిత, నర్సింగ్ ఆఫీసర్లు బి.సునీత, ఏ.మాధవి, ల్యాబ్ టెక్నీషియన్ రవికుమార్, సిబ్బంది నీరజ, కుమారి శైలజ, తదితరులు ఉన్నారు.

కోర్టు భవన నిర్మాణ స్థలం పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

చివ్వెంల : ఐలాపురం గ్రామ శివారులో నిర్మించనున్న నూతన కోర్టు భవనం నిర్మాణ స్థలాన్ని మండల రెవెన్యూ అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థల సర్వే నిర్వహించారు. 8 ఎకరాల్లో నిర్మించనున్న భవన నిర్మాణానికి హద్దులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ క్రిష్ణయ్య, ఆర్ఐలు శ్రీనివాస్, శ్రీవాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డపుకు మల్లయ్య, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సమక్షంలో జన్మదిన వేడుకలు



జన్మదిన వేడుకలో పాల్గొన్న పారిశుద్ధ్య కార్మికులు

భానుపురి : జిల్లా కేంద్రం మినీ ట్యాంక్ బండ్ సమీపంలోని రజిత కంప్యూటర్ ఎంబ్రాయిడరీ వర్క్స్ నిర్వాహకురాలు ఐతబోయిన రజిత రాంబాబు గౌడ్ తమ కుమార్తె ఐతబోయిన శరణ్య 15వ జన్మదిన వేడుకలను పారిశుద్ధ్య కార్మికులతో కలిసి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నేటి సమాజంలో ఆడంబరంగా వేడుకలు జరుపుతున్న వేళ వినూత్న ఆలోచన చేసిన ఆ దంపతులు తమ కుమార్తె పుట్టిన రోజు వేడుకలను పారిశుద్ధ్య కార్మికుల సమక్షంలో నిర్వహించారు. వారితో కేక్ కట్ చేయించారు. పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సన్మానించారు. భోజనాలు ఏర్పాటు చేశారు.

క్రీడలను జయప్రదం చేయాలి

అర్వపల్లి : మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీల స్థాయిలో నేటి నుంచి రెండు రోజుల పాటు జరిగే సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ ఎం.సత్యనారాయణరెడ్డి కోరారు. శనివారం నుంచి జరిగే ఈ క్రీడల విజయవంతానికై శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో పీడీలు, పీఈటీలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గోపి, పీడీలు మల్లేష్, దాసయ్య, సైదులు, లలిత, కాల్‌రాం తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు నివాళి



సూర్యాపేట టౌన్ : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



తిరుమలగిరి : అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో..

సూర్యాపేటటౌన్ : బడుగు, బలహీన, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని టీఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు తప్పెట్ల శ్రీరాములు మాదిగ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ నాయకులు కొండగడుపుల సూరయ్య మాదిగ, శ్రవణ్ కుమార్, శంకర్, మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, నాయకులు వై.వి, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ఆకుల లవకుశ, జీడి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించడమే నిజమైన నివాళి

భానుపురి : రాజ్యాంగాన్ని పరిరక్షించడమే బీఆర్ అంబేద్కర్‌కు మనమిచ్చే ఘనమైన నివాళి అని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేకల శ్రీనివాస్, బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవి, చారి, సైదులు, వెంకన్న పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

చివ్వెంల : సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ హాల్‌లో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డపుకు మల్లయ్య, టేకుపల్లి శ్రీనివాస్‌రావు, వసంత సత్యనారాయణ పిళ్లే యాదవ్, ఎస్.రాజు, సోమేశ్వర్, బాలరాజు, ఎడిండ్ల అశోక్, దోరపల్లి రమేష్, రెగట్టి లింగయ్య, వెంకటేశ్వర్లు, అనంతుల సందీప్ కుమార్, మధు, దాచేపల్లి లింగయ్య పాల్గొన్నారు.

తిరుమలగిరి : అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషిచేయాలని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. శుక్రవారం స్థానిక తెలంగాణ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, పట్టణ శాఖ అధ్యక్షుడు పేరాల వీరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జమ్మిలాల్, అంబేద్కర్, మూల అశోక్‌రెడ్డి, సుంకరి జనార్దన్, కందుకూరి లక్ష్మయ్య, బత్తుల శ్రీను, తిరుమని యాదగిరి, సుధాకర్, కిష్టు నాయక్, లింగయ్య, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్దన్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కొండగడుపుల ప్రశాంత్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పల రాంబాబు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమలప్రగడ కిషన్‌రావు, నల్లు రామచంద్రారెడ్డి, దాసరి శ్రీను, కలకొట్ల మల్లేష్, మాచర్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే..

పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి బీఆర్ అంబేద్కర్ మన దేశానికి అనువైన రాజ్యాంగాన్ని రచించారని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి పూలమాలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, బీఆర్‌ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, కల్లెట్లపల్లి శోభన్‌బాబు, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, ఈరోజీ, చెరకు పరమేష్, గోపగాని శ్రీనివాస్, భాస్కర్, శ్యాంసుందర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలో అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే సామేల్, ఆర్డీఓ వేణుమాధవరావు, అంబేద్కర్ ఆర్ట్స్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు బందెల అర్వపల్లి వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ శ్రీనివాసులు, కుంకుడుపాల రవి, దాసరి భిక్షం, వీరపాపయ్య, గుడిపల్లి మధుకర్‌రెడ్డి, కె.అవిలయ్య, బైరబోయిన మహరాజు, సైదులు, దాసరి సోమయ్య, దిర్శనపు కృష్ణమూర్తి, అలువాల వెంకటస్వామి, సీహెచ్.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే తిమ్మాపురం, జాజిరెడ్డిగూడెం, కాసర్లపహాడ్ గ్రామాల్లో కూడా అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు.

నాగారం : ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. అంబేద్కర్ సందర్భంగా శుక్రవారం ఫణిగిరి స్టేజీ వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, ఎల్మకంటి సోమన్న, పానుగంటి నర్సింహారెడ్డి, అలకుంట్ల బాలకృష్ణ, రాంరెడ్డి, పరశురాములు పాల్గొన్నారు.



తిరుమలగిరి : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే సామేల్



తుంగతుర్తి : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిషోర్‌కుమార్



తుంగతుర్తి : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే



నాగారం ప్రాథమిక పాఠశాలలో..



సూర్యాపేట టౌన్ : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు



మద్దిరాల : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ముక్కాల అవిలమల్లు యాదవ్, తదితరులు



భానుపురి : అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఐ పట్టణ కమిటీ నాయకులు



చివ్వెంల : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



అర్వపల్లి : నివాళులర్పిస్తున్న ఆర్డీఓ వేణుమాధవరావు, తదితరులు



ఆత్మకూరులో నివాళులర్పిస్తున్న యువజన సంఘాల నాయకులు



నూతనకల్ : నివాళులర్పిస్తున్న వివిధ పార్టీల, దళిత సంఘాల నాయకులు



నాగారం : ఫణిగిరిలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు



పెన్‌పహాడ్ : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరాహార దీక్ష



తిరుమలగిరిలో నిరాహార దీక్ష చేస్తున్న ఉద్యోగులు

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం మండల శాఖ అధ్యక్షుడు గొడుగు సోమేష్‌కుమార్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షకు పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు కసిరెడ్డి అశోక్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, వాణి, కవిత, సరిత, యాదమ్మ, సంతోష, స్వప్న, సోమేష్, సత్యనారాయణ, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట శుక్రవారం సమగ్ర శిక్షా ఉద్యోగులు నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత డిమాండ్లను నెరవేరుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు గుగులోతు శ్రీను నాయక్, అప్పారావు, లింగస్వామి, జానకిరాములు, కోటయ్య, రవీందర్, మల్లిఖార్జున, వీరలక్ష్మమ్మ, పద్మ, విజయలక్ష్మి, అనిత తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని మండల కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రం ఎదుట శుక్రవారం సమ్మె నిర్వహించారు. ఎంఈఓ నకిరేకంటి రవికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ, ఎస్‌కె. సైదులు, సుదర్శన్, మల్లికార్జున సాగర్, జానకమ్మ, భాగ్యలక్ష్మి, ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల బంద్ కరపత్రాల ఆవిష్కరణ

అర్వపల్లి : ఆటో డ్రైవర్ల బంద్‌ను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు పోలెబోయిన కిరణ్ కోరారు. శనివారం జరిగే బంద్ కార్యక్రమ కరపత్రాలను అర్వపల్లిలో ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడారు. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ. 15 వేలు ఇవ్వాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు సోమన్న, ఉమేష్, నవీన్, సంతోష్, సోమనర్సయ్య, అంజయ్య, రాములు, సురేష్, కృష్ణ, చింటు, ప్రశాంత్, అనిల్, అంజయ్య, సోమనర్సు తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లిలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు కిరణ్

శిథిలావస్థలో ఎమ్మార్సీ కార్యాలయ భవనం



శిథిలావస్థలో ఉన్న భవనం

అర్వపల్లి : అర్వపల్లిలోని మండల విద్యా వనరుల కేంద్రం భవనం పూర్తిగా శిథిలమై కూలే దశకు చేరింది. ఈ భవనాన్ని 22 ఏళ్ల కిందట నిర్మించారు. ఈ భవనంలో ఎంఈఓ, కంప్యూటర్ గదులతోపాటు స్టోర్‌రూం, ఇతర గదులు ఉన్నాయి. ఈ గదులకు స్లాబ్ అడుగుభాగంలో చువ్వలు తేలి పెచ్చులూడి పడుతున్నాయి. ఇటీవల పెచ్చులూడి పడగా ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిపోయింది. ఎమ్మార్సీ భవనం కావడంతో నిత్యం ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన ఏజన్సీల మహిళలు, ప్రజలు వచ్చిపోతుంటారు. ఈ ఆవరణలోనే ప్రాథమిక పాఠశాల నడుస్తోంది. పాఠశాల పిల్లలు ఈ భవనం వద్దే ఆడుకుంటుంటారు. శిథిలమైన ఈ భవనాన్ని తొలగించి కొత్త భవనం నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



సూర్యాపేట టౌన్ : పట్టణ పోలీస్ స్టేషన్‌లో అరెస్టయిన బీఆర్‌ఎస్ నాయకులు

సూర్యాపేటటౌన్ : మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు ఇతర నేతల అరెస్టుకు నిరసనగా బీఆర్‌ఎస్ ఆందోళనలకు పిలుపునివ్వడంతో ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులను శుక్రవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, తాహేర్‌పాషా, జీడి భిక్షం తదితరులు ఉన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరిలో అరెస్టయిన వారిలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, దూపటి రవీందర్, కందుకూరి ప్రవీణ్, కందుకూరి బాబు, కారుపోతుల నరేష్, యాకూబ్‌నాయక్ ఉన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలో అరెస్టయిన వారిలో కడారి నరేష్‌యాదవ్, మామిడాల రాజలింగం, పులిచర్ల ప్రభు, బైరబోయిన పెద్దయ్య, ఎల్లంల శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

నాగారం : నాగారం మండల పరిధిలో అరెస్టయిన వారిలో బీఆర్‌ఎస్ నాయకులు దోమల బాలమల్లు, చిప్పలపల్లి సోమయ్య, కన్నెబోయిన మల్లేష్, ఈదుల కిరణ్, అనంతుల సత్తయ్య, కన్నెబోయిన కుమార్, అంజయ్య, తదితరులు ఉన్నారు.

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండల పరిధిలో అరెస్టయిన వారిలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, మేకల శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, జగన్, గోపి తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మునగాల : రేపాల గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల కమిటీ సభ్యుడు తుమ్మ సతీష్ కోరారు. శుక్రవారం గ్రామ పంచాయతీ సందర్శనకు వచ్చిన మండల పంచాయతీ అధికారికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. అర్హులైన పేదవారికి ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన సీపీఎం నాయకులు సొంపంగు జానయ్య, గంట వెంకటేశ్వర్లు, గండు రామస్వామి, పేరెల్లి వెంకన్న, సామాజిక కార్యకర్త పేరెల్లి బాబు, పింగలి వెంకన్న పాల్గొన్నారు.

పేదలకు వైద్యసేవలు అభినందనీయం

భానుపురి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవల స్ఫూర్తితో పేదలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని టీఎన్జీఓ జిల్లా ప్రధాన కార్యదర్శి దున్న శ్యామ్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా లావణ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో కేవీపీఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని 17వ వార్డు చింతలచెరువులో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు బీపీ, షుగర్, గుండె పరీక్షలు ఉచితంగా నిర్వహించి లక్ష రూపాయల విలువ చేసే మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు బట్టు గోపి, పడిదల జానకిరామ్, పాస్టర్ ఐజాక్, స్థానికులు మెరుగు మదన్, వేల్పుల నవీన్, వేల్పుల ప్రవీణ్, వేల్పుల ప్రభాకర్, వేల్పుల దేవయ్య, వల్దాస్ పాండు, కనుకు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



రోగులకు వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్

తెలంగాణ రాష్ట్ర పథకాలు దేశానికే ఆదర్శం



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాజాతా బృందం

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. మండల పరిధిలోని రావులపల్లి, గొట్టిపర్తి, బాపన్ బావితండా, మానాపురం గ్రామాల్లో సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కళాజాతాలో పాల్గొని మాట్లాడారు. కళాకారులు తమ ఆట, పాటలతో పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్, జ్యోతి, వెంకన్న, సాంస్కృతిక సారథి టీం లీడర్ ఈర్ల సాయి, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, పాలకుర్తి శ్రీకాంత్, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మంజుల, రాధ, శిరీష పాల్గొన్నారు.

ఘనంగా యోగానందచారి జన్మదిన వేడుకలు



యోగానందచారిని సన్మానిస్తున్న నాయకులు

అర్వపల్లి : డీసీసీ ఉపాధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది దరూరి యోగానందచారి జన్మదిన వేడుకలను శుక్రవారం రాత్రి అర్వపల్లి, కాసర్లపహాడ్, కొమ్మాల, అడివెంల తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి కేక్ కట్ చేశారు. యోగానందచారిని గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమేనేటి అభినయ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాసుగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, శిగ నసీర్‌గౌడ్, సతీష్‌రెడ్డి, మేకల రాంబాబు, గిరిబాబు, గంట జయంత్, బింగి కృష్ణమూర్తి, నర్సింగ కృష్ణమూర్తి, అమీనుద్దీన్, కోటిప్రసాద్, ఉపేందర్, శ్రీనివాస్, సంతోష్, నవీన్, వెంకన్న, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.